# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం11 జులై 2024 పేజీలు : 12 Digital Edition











## భూసేకరణలోబాధితులకు

## మానవీయ కోణంలో పరిహారం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్టస్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై దృష్టి సారించి తక్షణం వాటిని పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారుల విషయంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) అధికారులు ప్రస్తావించిన అంశాలపై తక్షణం స్పందించిన సీఎం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వాటి పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు నిర్మాణంలో ఉన్న పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలను ఆరా తీశారు. ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలతో పాటు ప్రతిపాదనలను సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ రీజినల్ రింగ్ రోడ్డు, మంచిర్యాల %-% వరంగల్ %-% ఖమ్మం %-% విజయవాడ కారిడార్ భూ సేకరణ పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు.సమావేశంలో మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్‌హెచ్ఏ ప్రాజెక్ట్స్ మెంబర్ శ్రీ అనిల్ చౌదరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం

### డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రైతు భరోసా పథకంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయివిస్తృత సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైతుల నుంచి మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెజార్టీ రైతులు 10 ఎకరాల లోపు రైతు భరోసా ఇవ్వాలని మంత్రులు సూచించారు.బీడు భూములు, పంట సాగు చేయని వారికి ఇవ్వొద్దని సూచించారు.. ఇదే సందర్భంలో కౌలు రైతులకు సాగు చేయడానికి ఇచ్చిన పట్టా భూములు ఉన్న రైతులు అంగీకరణ పాత్రలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా అని అడగగా రైతుల నుంచి భిన్నాభిప్రాయాలు వచ్చాయి. మీము ఇవ్వడానికి సిద్ధంగా లేమని పట్టా భూములు ఉన్న రైతులు తేల్చి చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని మంత్రులకు సూచించారు. కౌలు రైతుల విషయంలో మాత్రం మంత్రుల సబ్ కమిటీ సమావేశం లో ఎటువంటి క్లారిటీ రాలేదు.రైతు భరోసా పథకం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజల జీవన భృతి కి దోహదపడుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగా హామీ ఇచ్చిందని.. ఇచ్చిన హామీని అమలు చేయడం కోసం ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఈ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలోనే రైతు భరోసా పథకం అమలుపై విధివిధానాల రూపకల్పనకు ప్రభుత్వం కేబినెట్ సబ్కమిటీ నియామకం చేస్తుందన్నారు.

## తెలంగాణ నూతన

## డీజీపీగా ఐపీఎస్

## జితేందర్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ నియమితులయ్యారు.. ఈ మేరకు ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డిజిపి రవి గుప్తాను హెూం శాఖకు బదిలీ చేశారు.. ఆయనకు హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు.డీజీపీగా జితేందర్ ప్రస్తుతం ఆయన డీజీపీ హెూదాలోనే హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పంజాబ్ రాష్ట్రం జలంధర్లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన ఆయన ఆంధ్రప్రదేశ్ కేడర్కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. ఢిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖ రేంజ్లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్లో ట్రాఫిక్ అదనపు కమిషనర్ గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు.



## క్యాంపస్ లో గంజాయి వినియోగంపై మంత్రి లోకేశ్ సీరియస్..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



### త్వరలోనే విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి నారా లోకేశ్

పులివెందులలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటూ మంత్రి నారా లోకేష్ ను విద్యార్థుల తల్లిదండ్రులు కలిశారు. పులివెందుల ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో గంజాయి వినియోగిస్తున్నారన్న ఫిర్యాదుపై మంత్రి సీరియస్ అయ్యారు. సమగ్ర విచారణ జరిపి, గంజాయిని ప్రోత్సహించే స్థానిక రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యాలయాల ప్రాంగణంలో గంజాయి ఆనవాళ్లు లేకుండా నిర్మూలిస్తామని తల్లిదండ్రులకు విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ఇప్పటికే తమ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని నారా లోకేష్ వెల్లడించారు.ఇక, ఏపీ- తెలంగాణ రాష్ట్రాల నుంచి తమ పిల్లల్ని పులివెందులలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ చేర్పించి తీవ్రంగా నష్టపోతున్నామని ప్రజా దర్బార్ లో మంత్రి లోకేష్ ని కలిసి తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు వాపోయారు. క్యాంపస్ మొత్తం గంజాయికి అడ్డాగా మారిందని ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.. క్యాంపస్సులో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు మార్కులు పరంగా ఫెయిల్ అవుతున్నారని పేర్కొన్నారు. పదో తరగతిలో 90 శాతం పైగా మార్కులు సాధించిన తమ పిల్లలకు ఇంటర్ లో సిబ్బంది.. ఇంటర్నల్ మార్క్స్ విషయంలో నిర్లక్ష్యం వహించి ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. లోపభూయిష్టంగా తయారైన పులివెందులలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీపై దృష్టి సారించి తమ విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని ఏపీ %-% తెలంగాణ రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. సమస్యను తప్పక పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్ కాపాడతానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి

## మరో భారీ షాక్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో భారీ షాక్ తగిలింది. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ ను వీడారు.15 మంది కార్పొరేటర్లు. దీంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది. త్వరలోనే ఫిర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం కానుంది. అయితే, ఈ 15 మంది కార్పొరేటర్లతో డిప్యూటీ మేయర్ శివకుమార్ ఆధ్వర్యంలో గోవాలో క్యాంప్ రాజకీయం నడుపుతున్నారు. మొన్న జవహర్ నగర్, నిన్న బోడుప్పల్ కాంగ్రెస్ కైసవం అయ్యాయి. అదే బాటలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా హస్తగతం కానుంది.

## సరిహద్దుల్లో 108 కేజీల

## బంగారం స్వాధీనం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

భారత్ చైనా సరిహద్దుల్లో బంగారం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఇండో-టిబెటిన్ బోర్డు పోలీసులుఅరెస్టు చేశారు. వారి నుంచి 108. 060 కేజీల 108 బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దుల్లో పెట్రోలింగ్ సందర్భంగా నిందితులు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.



## తాసిల్దార్ స్పష్టమైన హామీతో తాత్కాలికంగా దీక్ష విరమణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చర్ల మండలంలో ఆక్రమణకు గురైన కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని రెవిన్యూ వారు స్వాధీన పరచుకోవాలని ఆ భూమిని ఆలయ కమిటీకి రాతపూర్వకంగా ఇవ్వాలని శ్రీ కన్యక పరమేశ్వరి దేవీ ఆలయ కమిటీ మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుకి రెండవ రోజుకు చేరుకున్నాయి ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ మండల తాసిల్దార్ దీక్షల విరమించాలంటూ చర్చలు కు ఆహ్వానించడం జరిగిందని చర్చల అనంతరం ఎమ్మార్వో కచ్చితంగా ఆక్రమణకు గురైన కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమినీ స్వాధీనపరచుకుంటామని, ఇప్పటికే ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేశామని, 15 రోజుల తర్వాత ఆ భూమిలో నిర్మించిన కట్టడాలను తొలగిస్తామని, ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తక్షణమే ఆ భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని రెవిన్యూ బోర్డు పెడతామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది ఎమ్మార్వో గారి స్పష్టమైన హామీ మేరకు ఈ రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమించడం జరిగింది. హామీ మేరకు%జూ% 15 రోజుల్లో అధికారులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించకపోతే అధికారులు తప్పకుండా మళ్లీ ఉద్యమం కొనసాగుతుంది అని అన్నారు ఈ ఉద్యమానికి సహకరించిన మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో జరిగే ప్రజా పోరాటాలకు ఇదే రకమైన సహకారం అందించాలని ప్రజలను కోరారు.

## టీ ఎస్ పి ఎస్ సి జూనియర్ లెక్చరర్ ఫలితాలలో మొదటి ర్యాంకు సాధించిన కొంపల్లి విద్యార్థి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// తిరుమలగిరి//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరిసాగర్ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన యన్నమల్లశ్రీను :తండ్రి లక్ష్మయ్య టిఎస్ పి ఎస్ సి జూనియర్ లెక్చరర్ ఫలితాలలో మొదటి ర్యాంకుఎ హిస్టరీ సబ్జెక్టు, (మల్టీ జోన్ – %××%) సాధించడం జరిగింది గతడిగ్రీ గురుకుల డీ ఎల్ లో సైతండిగ్రీ లెక్చరర్ – హిస్టరీ గా ఎంపిక కావడం జరిగింది కొంపల్లి గ్రామ వాస్తవ్యులు యన్నమల్ల శ్రీను సాధించిన గెలుపునకు మాకు గర్వంగా ఉందని శ్రీనుని అభినందించారు

## ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలి..

గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడురేగా గణేష్ చోద్యం చూస్తున్న అధికారులు నిద్రావస్థలో రెవిన్యూ శాఖ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం 10-07- 24 నా తాసిల్దార్ మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం జిఎస్పీ జిల్లా అధ్యక్షులు రెగ గణేష్ అయన మాట్లాడుతూ వెంకటాపురం తాసిల్దార్ ను కలిసి ఏజెన్సీ ప్రాంతంలో 1/70. చట్టానికి విరుద్ధంగా వలస గిరిజ నేతలు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని వినతిపత్రం ఇచ్చారు. వెంకటాపురం (జెడ్) సర్వే నెంబరు 2,/69 లో గిరిజనేతర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తూ స్థిరాస్తులు కూడాపెట్టుకుంటుంటే రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో భద్రాచలం పిఓ విధులు నిర్వహించిన ఐఏఎస్ వీపీ గౌతమ్ వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి రక్షణగా దిమ్మలు ఏర్పాటు చేశారని,ఆ ప్రభుత్వ భూములను గిరిజనేతరల కబంధ హస్తాల్లో చేరాయని అన్నారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ ప్రోటోకాలు కూడా పాటించలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములపై గిరిజనేతారులకి ఎలా హక్కు ఉంటుందని హెచ్చరించారు అన్నారు. ఏజెన్సీలో 1/70 పిసా చట్టాలను అమలు చేయని అధికారులను ఏజెన్సీ ప్రాంతం నుండి మైదానం ప్రాంతానికి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా వెంకటాపురం మండల పరిధిలో విచ్చల విడిగా గ్రావెల్ దంద జరుగుతునా పట్టించుకోనడం లేదని తాసిల్దార్ అనుమతి మేరకే జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జి ఎస్ పి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు చింత మోహన్. జిల్లా ప్రధాన కార్యదర్శి. కణితి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఉత్పత్తిదారుల సంఘం గోదాం భూమి పూజ శంకుస్థాపన

ప్రజా గొంతుక జూలై 10 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వ్యవసాయ అనే పదంలో సాయం ఉంది. అగ్రికల్చర్ అనే పదంలో కల్చర్ ఉంది. ప్రపంచానికి కల్చర్ ని సహాయం చేసే గుణాన్ని నేర్పిన ఒకే ఒక వ్యక్తి రైతు. దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామంలో నాబార్డ్, ట్రైకర్, ఆర్ ఓ సంస్థ వారు ఏర్పాటు చేసిన మైత్రి ఉత్పత్తిదారుల సంఘం గోదాం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై,మైత్రి ఉత్పత్తిదారుల గోదాం భూమి పూజ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిపర్తి రుక్మా రెడ్డి,మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్, నాబార్డ్ జిల్లా మేనేజర్ వినయ్ కుమార్, సి ఈ ఓ ఖాజా తైలాత్ అలీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పలువురు గ్రామ సర్పంచులు దీప్లా నాయక్, లక్ష్మ నాయక్,ఆంజనేయులు,అంజయ్య, పాండు నాయక్, మాజీ ఉప సర్పంచులు శ్రీను నాయక్,చిన్న నాయక్,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'కేటీఆర్.. దమ్ముంటే ఆర్ట్స్ కాలేజీ దగ్గరుకు రా'..

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్ముల పవన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– 'మిస్టర్ కేటీఆర్.. దమ్ముంటే ఆర్ట్స్ కాలేజీ దగ్గరుకు రా.. పదేళ్ల పాలనలో ఎందుకు డీఎస్సీ వేయలేదు..? నిరుద్యోగులను రెచ్చకొట్టి చిల్లర రాజకీయాలు చేయొద్దు' అంటూ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్ముల పవన్ ఫైర్ అయ్యారు. పేద పిల్లలకు చదువు, ఉద్యోగాలు ఆపే ప్రయత్నం చేస్తే పాపం తగులుతుందని శపించారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షలపై కొందరు పింక్ బ్యాచ్ హింస వైపు మళ్లిస్తున్నారన్నారు. పదేళ్లు నిరుద్యోగులను గోస పెడితేనే బీఆర్ఎస్‌ను బొంద పెట్టారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 30 వేల మందికి ఉద్యోగ పత్రాలు అందజేశామన్నారు. దీంతో పాటు డీఎస్సీ ద్వారా 11 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సీఎం సిద్ధపడితే, బీఆర్ఎస్ దొంగ రాజకీయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పదేళ్లలో బడులను మూసివేసి, కార్పొరేట్ స్కూళ్లను ప్రోత్సహించారన్నారు. అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులతో నిరసనలు, ధర్నాలు చేపించడం సిగ్గుచేటని విమర్శించారు. ఓయూలో రాకేష్ రెడ్డిని డీఎస్సీ అభ్యర్థులు తరిమిన సిగ్గు రాలేదన్నారు. ఇలానే వ్యవహరిస్తే, బీఆర్ఎస్ నేతలను తరమాల్సి వస్తుందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పెర్ముల పవన్ హెచ్చరించారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు చేపట్టాలి



భ్రూణ హత్యలను అరికట్టాలి

భ్రూణ హత్యలను ప్రోత్సహిస్తున్న ఆసుపత్రులను సీజ్ చేయాలి వాటికి సహకరిస్తున్న డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని జిల్లా ఉపవైద్యాధికారి కి ఫిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లో విచ్చలవిడిగా ఆసుపత్రులు వెలిసాయని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఒక్క హాస్పటల్ లేదని పేదప్రజల ఆరోగ్యాన్ని ఆసరాగా చేసుకుని వేలాది రూపాయలు దండుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు టేకుల శ్రావణ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్,జమ్మికుంట కేంద్రాలుగా భ్రూణ హత్యలు పెరిగాయని జిల్లా వైద్య శాఖ అధికారులు వాటిని అరికట్టడంలో చూసిచూడనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట లో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఏర్పాటు చేసుకున్న ల్యాబ్ లో అనేక తప్పుడు వ్యవహారాలు దాగి ఉన్నాయని అట్టి ల్యాబుల్లో పనిచేసే సిబ్బంది ద్వారానే చీకటి వ్యాపారాలు నడుస్తున్నాయని అనుభవం లేని ల్యాబ్ టెక్నీషియన్లు హాస్పటల్ యాజమానుల కనుసన్నల్లో పనిచేస్తూ పేద ప్రజల రక్తాన్ని డబ్బు రూపాల్లో తగేస్తున్నారని అన్నారు. గతంలో బ్రున హత్యలు నిర్వహించిన ఆసుపత్రులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా అధికారులు మెడికల్ షాప్ ల దోపిడీని అరికట్టాలని పేద ప్రజల ఆరోగ్యాన్ని ఆసరాగా చేసుకునే హాస్పటల్ ల్ల పై చర్యలు తీసుకోవాలని వచ్చే వర్షాకాల సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సైతం నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగ అనిల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్,చల్లూరి విష్ణువర్ధన్,బీట్ల సాయి తేజ,కొండ్ర నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదవిద్యార్థులకు,నీట్,పరీక్షలో క్వాలిఫై,అయిన విద్యార్థి శ్రీధర్ కు..



ఆర్థికసహాయం,అందజేసినగద్వాలసోషల్,రెస్పాన్స్ బిలిటి టీం సభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా గట్టు మండలం,నల్లగట్ట తాండా ప్రైమరీ స్కూల్ 1వ తరగతినుండి 5వ తరగతి వరకు నిరుపేద విద్యార్థులుచదువుతున్నారు. వారికీ ప్రభుత్వం నుండి పాఠ్య పుస్తకాలు ఇచ్చిన రాసుకోడానికి నోట్ బుక్స్ లేక పెన్ను పెన్సిల్ మరియు స్కూల్ బ్యాగ్ లు లేక స్కూల్ కు సరిగా వెళ్లడం లేదు. వారి తల్లితండ్రులకు వాటిని ఇప్పించే పరిస్థితి లేక చాలా మంధివిద్యార్థులు స్కూల్ కు రావడంలేదని అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు,సోషల్,రెస్పాన్సిబిలిటీ టీమ్ కు నిరుపేద విద్యార్థుల సమస్యలు వారి దృష్టికి తీసుకుపోయి,విద్యార్థులకునోట్,బుక్స్,పెన్నులు,పెన్సిల్స్,మరియు,బ్యాగ్,లుఇప్పించమని,ఆలా గు చేస్తే పిల్లలు ఇంట్రెస్ట్ తొ స్కూల్ కు వచ్చి మంచిగాచదువుకున్తారని రిక్వెస్ట్ చేయడంతో నల్లగట్ట తాండకు వెళ్లి ఆపిల్లలకుస్కూల్,బ్యాగ్స్, నోట్బుక్స్,పెన్నులు, పెన్సిల్స్, పలకలు, కం బాక్స్,లుసోషల్,రెస్పాన్సిబిలిటీ టీమ్ సభ్యుల చేతులమీదుగాఅందజేయడం జరిగింది. అదేవిధంగాజోగులాంబగద్వాలజిల్లాధరూర్,మండల కేంద్రానికి చెందింది చెందిన నర్సింహులు కుటుంబం పొట్ట చేత పట్టుకొని(8 )సంవత్సరాలక్రితంమేస్త్రి,పనికోసం హైదరాబాదుకువెళ్లా ఒకచోటపనిదొరకకపోతే మరొకచోటికిపనికివెళ్లడంనరసింహులుకుటుంబానికి తప్పని పరిస్థితి ఎదురైంది. నరసింహులుకుముగ్గురు సంతానం. మొదటి అమ్మాయి విద్యార్థిని హైమావతి సిద్దిపేటలోని ప్రైవేట్ సురభి మెడికల్ కళాశాలలో మూడవ సంవత్సరంచదువుతున్నది. ఈమెకు ఒక్కో సంవత్సరానికి ఒక లక్ష 40 వేల రూపాయలు ఫీజు కడుతున్నారు. ఈ సంవత్సరం మిగతా రెండుసంవత్సరాలక్రితం ఫీజులో భాగంగా 80 వేలరూపాయలుకాలేజీయాజమాన్యానికి ఫీజు కట్టాల్సి ఉంది. ఒక ప్రక్క కాలేజీయాజమాన్యంఫీజుకట్టాలనిఒత్తిడిమరోపక్కకుటుంబఆర్థికపరిస్థితి అంతంత మాత్రమే ఉండటం వలన, ఎటు తేల్చుకోలేక, మధ్యలోనే చదువుఆపేయాల్సివస్తుందని ఆలోచనతో ఉన్న నర్సింలుకు ఇద్దరు కుమారులలోపెద్దబ్బాయి శ్రీధర్ కు పదవ తరగతిలో9.2మార్కులు రాగా,ఇంటర్లో870/1000%ూ% గ్రేడ్ మార్కులు రాగా, రెండవ అబ్బాయి పవన్ కు పదవ తరగతిలో 9.0, ఇంటర్ పరీక్షల్లో 770/1000%ూ%గ్రేడ్,మార్కులతోపాసయ్యారు. నీట్ పరీక్షలలోక్వాలిఫైఅయినా శ్రీధర్ తో సహా ఇద్ద రికి చదవాలనేఆలోచన, పట్టుదలతోపాటుఉద్యోగంసంపాదించాలనేఆలోచన, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి,అంతంతమాత్రంగా ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియాలో విషయం తెలుసుకున్న నరసింహులు కుటుంబం గద్వాల సోషల్ రెస్పాన్స్ బిలిటీసభ్యులను,ఆశ్రయించగా, టీం సభ్యులు విషయం తెలుసుకుని, సామాజిక బాధ్యతగా భావించి రూ 42555/– రూపాయలుటీంసభ్యుల క్షేత్రంమీదుగానరసింహులుకుటుంబానికిఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్,షావుకారి. నరసింహులు, వెంకటరాముడు సంజీవ్, మురళి, నాగేష్, భాస్కర్,నాగరాజు,రాము, రాజు, అశోక్ తదితరులుపాల్గొన్నారు.



## రైతు భరోసా పథకంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రైతు భరోసా పథకం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు మరియు ఎమ్మెల్యేలు.

రైతు భరోసా పథకం పై ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుబట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఎన్నిక





ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..... నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నల్లగొండ

జిల్లా కమిటీని స్థానిక పి ఆర్ టి యు భవనంలో ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉషా కిరణ్ తెలిపారు. నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా రుద్రాక్షి మురళి, ప్రధాన కార్యదర్శి నెలగోందరాశి లింగస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పిట్టల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పిట్టల రామోజీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర అధ్యక్షుడు వలువాయి ఉషాకిరణ్ ఎన్నికైన వారికి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లబాయి తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వలవాయి శ్రీను, దవ రాయ సురేష్, తోకల రమేష్ పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై మోడీ స్పందించాలి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.నీట్ పరీక్షలు రద్దు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోతున్న బీజేపీ ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. పేపర్ లీకేజీ పై మోడీ ఎందుకు స్పందించడం లేదని దీని వెనుక ఆంతర్యం ఏముందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వాలకు యువత గుణపాఠం చెప్తుందని అన్నారు.

## బీమాదేవరపల్లి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్. ఆశవర్క్స్. ఆయలు ధర్నా





ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మె చేసిన తమ డిమాండ్లను పరిష్కరించలేదని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో పరిష్కరిస్తామన్న తమ సమస్యలను ఏడు నెలలైనా పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలతో పాటు, ఆన్లైన్ వర్క్ తో పెరిగిన పనిభారాన్ని తగ్గించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పని భారం ఎక్కువై చనిపోయిన ఆశ కార్యకర్తలకు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడి టీచర్లు, ఆయాలను విధులకు రావద్దని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అంగన్వాడి టీచర్లు వాపోయారు. 65 సంవత్సరాల నిండిన అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి. టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందకుంట మండల కేంద్రంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికిల్ల భానుచందర్ లు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను జర్నలిస్టులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈనెల చివరి వారంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో జిల్లా నాల్గవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ మహాసభలకు ఫెడరేషన్ జాతీయ స్థాయి నాయకులు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారని ఈ మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపైన మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ పైన నిర్ణయాలు చేస్తామని తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్స్,హెల్త్ కార్డు,కరోనా టైంలో రైల్వే పాస్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని రైల్వే పాస్ ను మళ్ళీ కేంద్ర ప్రభుత్వం పునరుద్ధించాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు వంద శాతం ఫీజులో రాయితీ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి కాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్,అంబాల శ్రీరామ్,శ్రీకాంత్,నవీన్,రాజు, రవి కృష్ణ, పెద్ది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల అర్బన్ అండ్ టౌన్ ఆర్.ఎం.పి, పి.ఎం.పి నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, మంచిర్యాల టౌన్:



తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫర్ అసోసియేషన్ లోని మంచిర్యాల అర్బన్ అండ్ టౌన్ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సీనియర్ వైద్యులు దొంతుల మొండయ్య ఆధ్వర్యంలో చిట్టచివరి సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది. ఇందులో 2022 నుండి 2024 వరకు పాత కమిటీ సభ్యులు కమిటీని డిసాల్వ్ చేసి, తిరిగి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ నూతన కమిటీ ని సర్వ సభ్యులందరూ హాజరై వారి అభిప్రాయాల మేరకు మంచిర్యాల పట్టణ అధ్యక్షులుగా మేడిపల్లి విజయ్, ప్రధాన కార్యదర్శిగా మూషం రమేష్, మరియు కోశాధికారిగా రాథోడ్ రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ యొక్క సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మేడిపల్లి విజయ్ మాట్లాడుతూ.. మనము మన పరిధిలో ప్రథమ చికిత్స చేసుకోవాలని ఆంటీబయాటిక్ వాడకూడదని పేషెంట్ కు రక్త పరీక్ష, మూత్ర పరీక్ష అని నిర్ధారణ కోసం పంపకూడదు ఏదైనా ఇబ్బందిగా అనిపిస్తే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి గాని, ప్రైవేట్ ఆసుపత్రికి గాని పేషెంట్ సూచన మేరకు పంపించగలరని తెలియపరచడం జరిగినది. మన ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు కాంపౌండర్ వ్యవస్థను ప్రోత్సహించకూడదని గట్టిగా ప్రతి సభ్యుణ్ణి మందలించినారు. పాత కమిటీ సభ్యులను సత్కరించడం జరిగినది సంఘం ఎదుగుదలకు ప్రతి సభ్యుడు ప్రతినెల 100 రూపాయల రుసుము తప్పకుండా చెల్లించగలరని సూచించినారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన కళాశాల ఆవరణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో పున్నం చందర్ ఎంపీడీవో ఎల్ . రాజు వైస్ ఎంపీపీ రమేష్ ఎమ్. పి. ఓ. శాస్త్రి ఏ పీ ఓ కృష్ణవేణి ఆర్..ఐ.లక్ష్మణ్ విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. , వృక్ష సంపదను కాపాడటం, అటవీ ప్రాంతాన్ని పరిరక్షించడం, మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం లో వచ్చే మార్పులను నియంత్రించవచ్చని వారు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలియజేసినారు ఎన్ ఎస్ ఎస్ పి ఒ వున్నం. రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు కాంపౌండ్ వాల్ లేనందున ట్రీ గార్డ్స్ ను దాతలు వితరణ చేయాలని పత్రికాముఖంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట:-
## డీఎస్పీ మండల అధ్యక్షునిగా గంధం నాగరాజు



గోపాల్ పేట ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా గంధం నాగరాజు ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీనీ ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షునిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా అన్రాగ్ శర్మ, కోశాధికారిగా కిరణ్, కార్యదర్శులుగా రాములు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గంధం నాగరాజు మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం కొట్లాడుతామని తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహశీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన గ్రామ పంచాయతీ కార్మికులు



ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆత్మకూరు ఎం మండల సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాన్ని తహశీల్దార్ గారికి అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నేడు కార్మికుల కోర్కెల దినంగా పాటించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ను ఆపాలి అని, బొగ్గు గనులను వేలం వెయ్యడాన్ని నిలుపుదల చేసి సింగరేణికి నేరుగా గనులను కేటాయించాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26000 రు.లు నిర్ణయించాలని, పదవీ విరమణ పొందుతున్న అంగన్వాడీ ఆశా కార్యకర్తలకు పదవీ విరమణ నగదు మొత్తం గౌరవ ప్రదంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికుల హక్కుల కోసం సిఐటియు అండగా ఉంటుందని పోరాటాలు చేస్తేనే హక్కులు సాధించుకోగలుగుతామని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి మాట్లాడుతూ... పొద్దనక రాత్రి అనక , ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అని, నాయకుడు అధికారి అని తేడా లేకుండా ఎవరు చెప్పిన గ్రామ అభివృద్ధి లో పారిశుధ్య కార్మికులుగా భాగస్వాములు అయితే ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఒక్కొక్క గ్రామ పంచాయతీ లో నెలల కొద్దిగా వేతనాలు ఇవ్వడం లేదని పని ఒత్తిడి పెరుగుతుంది కానీ తమకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని తక్షణమే ప్రభుత్వం మా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని కనీస వేతనం 26000 రు.లు ఇవ్వాలని లేని యెడల గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసి ఆందోళనకు దిగుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీల ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు కూరెల్ల కిష్టయ్య, ఉపాధ్యక్షులు రాగటి శ్రీను, కోశాధికారి సుదగాని రమేష్, కార్మిక సంఘం నాయకులు బెజ్జంకి నరసింహ చారి, సైదులు, రామచంద్రు, కవిత, పద్మ, లక్ష్మి, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్.కు శుభాకాంక్షలు తెలిపిన వికలాంగుల సాధన సమితి

యాదాద్రి.భువనగిరి. జులై 10 ప్రజా గొంతుక ప్రతినిధి

నూతనంగా తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్య వర్మ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణా వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ. యాదద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివ క్రిష్ణ. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ జగన్ తదితరులు పాల్గొన్నారు



# ఏఐటియుసి గ్రామ పంచాయతీ సిబ్బందిపెండింగ్ వేతనాల కోసం ధర్నా –

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పల్లెలు శుభ్రంగా ఉంచే గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం అలసత్వం పట్ల ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు న ర్సింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు,మల్టీ పర్పస్ విధానం రద్దు,కనీస వేతనాలు అమలు తదితర అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు, ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ,తోటరామాంజనేయులు, ఏఐటియుసి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఏఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య లు ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో సుమారు 2 నుండి 6 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15600,పంప్ ఆపరేటర్లు,ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిలకలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని,జి.ఓ.నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని,ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,తక్షణమే స్థానిక మంత్రులు జోక్యం చేసుకొని సమస్యలు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి,






## ఈ భూములు తాతల కాలం నుంచి దున్నుకుంటున్నారు

### దళిత వ్యక్తుల భూములు వాళ్లకే చెందాలి కేఎల్ఆర్

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 10 (చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం అందరికీ జై భీములు కేఎల్ఆర్ దావూద్ ఖాన్ గూడ దళితుల భూములను పరిశీలించారు కేఎల్ఆర్ భూమి గురించి పూర్తి వివరాలు గుడ్ల శ్రీనివాస్ వివరించి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ... బడంగ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే 02 భూమి ఇది దళితులకు చెందిన భూమి ఎక్కడి భూములు తాతల నుంచి దున్నుకొని బతుకుతున్నారు కావున మిగిలిన భూమి 300 కుటుంబ లకు పట్టాలు చేసి ఇస్తాము ఇల్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 500000/- లక్షల రూపాయలు ఇస్తాము ఈ భూమి దగ్గరకి ఏ అధికారి కూడా రారు అధికారులు మీరు కబ్జా లు చేసి కట్టిన ఇళ్ల పైన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అభయం ఇస్తున్నాము మీ జాగలు మీకే అని కేఎల్ఆర్ ధైర్యం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి , దేపా భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డిగారు, పుట్టగాళ్ల జగన్, గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, అమృత నాయుడు, సామ వరుణ్ రెడ్డి , ఎన్ఎస్ యుఐ రోహిత్ , అనిత, పద్మ, అరుణ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. చిత్రం కుటుంబ సభ్యులు కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్ గుడ్ల రాములు, కర్రె ముత్యాలు, గుడ్ల మహేందర్, రొడ్డ ధనరాజ్, చిత్రం శ్రీను, రొడ్డ యాదయ్య, పుట్టగాళ్ల జంగయ్య, కర్రె ముత్తయ్య, రొడ్డ సుధాకర్, పుట్టగాళ్ల మల్లేష్, పుట్టగాళ్ల మధు, పుట్టగాళ్ల రాజ్ కుమార్, గుడ్ల జ్ఞనేశ్వర్, గుడ్ల రాజు, రొడ్డ బిక్షపమ్మ, పుట్టగాళ్ల అండలు, రొడ్డ విజయ, రొడ్డ అనిత గుడ్ల రాధ, కర్రె అనిత, రొడ్డ కుమార్ ఇంకా వందలాది మంది చిత్రం కుటుంబ సభ్యులు ఉన్నారు



## బడెం పల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలలకు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ పరిధిలోదోమ మండలంలోని బడేంపల్లి గ్రామంలో చాలా సంవత్సరాల నుండి రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి గ్రామాలలో ఉన్న విద్యార్థులకు సౌకర్యాలు ఉండాలని ఆయన ఆలోచిస్తున్నారు. ఇలాంటి బాధలు తట్టుకోలేక తట్టుకోలేక ఆ గ్రామానికి చెందిన నరేష్ ఇలాంటి ఇబ్బందులు ఏ విలేజ్ లో కూడా ఉండకూడదు అని ఆయన ఆవేదిస్తున్నాడు నరేష్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక కళాశాలలో సదువుకున్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ అన్నారు. దాదాపూర్ టు బడంపల్లి మీదుగా దిర్సంపల్లి టు దోమ కాలేజీ వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. బస్ డిపో మేనేజర్ స్పందించి వెంటనే విద్యార్థులకు బస్సులు కల్పించాలని ఈరోజు బస్ డిఎం గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో 2013 నుంచి కనుమరుగైన కంప్యూటర్ విద్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నేర్పించే దాంట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. 2008 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ హై స్కూల్ బడిలో చదువుకునే ప్రతి పేద విద్యార్థికి కంప్యూటర్ విద్యను అందించాలని ప్రతి పాఠశాలకు 11 కంప్యూటర్ల చొప్పున ఇచ్చిందని శిక్షణ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని నియమించిందని ఈ వ్యవహారం అంతా ఒక కాంట్రాక్ట సంస్థకు అప్పజెప్పారని అన్నారు 2008 నుంచి 2013 వరకు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కాంట్రాక్టు సంస్థ 2013 వరకు ప్రభుత్వ నిర్వహణలో లేని కారణంగా కంప్యూటర్లన్నీ తుప్పు పట్టి బూజు పట్టి పోయాయని పనిచేయడం లేదని అన్నారు.నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడం లేదని ఇది అత్యంత దుర్మార్గం అని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఎంబీసీ మైనారిటీ ఓసీల్లోని నిరుపేదలు అధిక సంఖ్యలో ఉంటారని ఆ కుటుంబాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని ఆ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సోయి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాబట్టి ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ప్రభుత్వ హై స్కూల్ పాఠశాలకి 50 కంప్యూటర్ లను ఇవ్వాలని శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వమే నియమించాలని ఈ బాధ్యత మొత్తం కాంట్రాక్టు సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.

## ఈ నెల 12న వనపర్తి కలెక్టరేట్ లో కేబినెట్ సబ్ కమిటీ రైతు బరోసా సమావేశం..



జిల్లా ఇన్ చార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్:
వనపర్తి: ప్రజా గొంతుక

ఈ నెల 12న వనపర్తి జిల్లాలో కేబినెట్ సబ్ కమిటీ ద్వారా జరిగే రైతు భరోసా కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. జులై 12 శుక్రవారం న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ వనపర్తి జిల్లాలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన దాదాపు 250 మంది రైతులతో రైతు భరోసా పథకం పై అభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐ.టి. కమ్యునికేషన్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, వ్యవసాయ ఉన్నతాధికారులు తదితరులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి కార్యక్రమాన్ని విజవంతం చేయటం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కమిటీ సభ్యులు, మంత్రులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, కలెక్టర్లతో పాటు అధికారులు, ఉమ్మడి జిల్లా నుంచి రైతులు పాల్గొనే రైతు భరోసా కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ను పరిశీలించిన కలెక్టర్ వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి అనువైన ప్రదేశం, రైతులకు కూర్చోడానికి అవసరమైన ఏర్పాట్లు, తాగు నీరు మధ్యాహ్న భోజనాలు, ఇతర సౌకర్యాలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. నాణ్యమైన సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని డి.పి.ఆర్. ఒ ను ఆదేశించారు. సమావేశం స్థలం విషయంలో రేపటి లోగా ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలిపారు.



## హుజురాబాద్ టౌన్ సిఐగా ఎర్రల కిరణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



పట్టణ సిఐ గా ఎర్రల కిరణ్ కు పోస్టింగ్ ఇచ్చినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న బొల్లం రమేష్ ను సిద్దిపేట ఎస్బి సీఐ గా బదిలీ అయినట్లు సమాచారం. సిద్దిపేట ఎస్ బి సిఐ గా పనిచేస్తున్న ఎర్రల కిరణ్ ను హుజురాబాద్ పట్టణం కు బదిలీ కాగా ఈయన గతంలో హుజురాబాద్ రూరల్ సీఐగా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. గత శాసనసభ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల బదిలీలో భాగంగా హుస్నాబాద్ కు వెళ్లగా మళ్లీ తిరిగి హుజురాబాదుకు రానున్నారు. బొల్లం రమేష్ హుజురాబాద్ సిఐగా 2024 జనవరి 1న బాధ్యతలు స్వీకరించగా నాటి నుంచి నేటి వరకు టౌన్ సీఐగా కొనసాగుతున్నారు. ఇటీవల ఆయన గన్ మెన్ గా పనిచేసిన కానిస్టేబుల్ అవినాష్ సీఐ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో సిపి కానిస్టేబుల్ ను సిపి కి అటాచ్ చేసింది విధితమే. అయితే ఇటీవల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి -కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఇద్దరు మండలంలోని చెల్పూర్ హనుమాన్ దేవాలయంలో ప్రమాణం చేసేందుకు సవాల్, ప్రతి సవాలు విసురుకోగా అధికార పార్టీలో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ను గృహనిర్బంధం చేయడం, సంఘటన స్థలానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేసి దురుసుగా ప్రవర్తించడంతో అదేరోజు కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది తెలిసిందే. అంతేకాకుండా ఇటీవల సీఐ ఆదేశాలతోనే రాత్రి పది తర్వాత చిరు వ్యాపారుల షాపులను బలవంతంగా బంధు చేయించడం, రోడ్డుపై కనిపించే వారిపై దురుసుగా ప్రవర్తించడం లాంటివి పోలీసులు చేయడంతో దీని మొత్తానికి టౌన్ సిఐ బాధ్యుడిగా భావించి ఇటీవల ఓ చిరు వ్యాపారి సిపి కి, మానవ హక్కుల కమిషన్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతేగాక ఎంపీ ఎన్నికల ముందు టౌన్ సిఐ రమేష్ ను బదిలీ చేసి ఆయన స్థానంలో రాంబాబు అనే సీఐని నియమించగా సదరు సీఐ రాంబాబు సీపీకి తెలియకుండా నేరుగా రిపోర్ట్ చేయడంతో సిపి అతనిని జైనింగ్ చేసుకోవడంలో ససేమీరా అన్నారు. ఈ విధంగా సిఐ బదిలీకి అప్పుడు సీపీ అటుపడినప్పటికీ ఇప్పుడు అతని బదిలీకి పలు కారణాలు ఉండడంతో గుట్టు చప్పుడు కాకుండా ఒక్కసారిగా కేవలం హుజురాబాద్ టౌన్ సిఐని మాత్రమే బదిలీ చేస్తూ ఆయన స్థానంలో హుజురాబాద్ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్న ఎర్రల కిరణ్ ను నియమించడం శుభ పరిణామంగా పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే టౌన్ సిఐ గత రెండు మూడు రోజులుగా లీవ్ లో ఉండడంతో సిబ్బంది కూడా తిరిగి రాడు అన్న సంకేతాలను సన్నిహితులకు ఇచ్చారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండానే తన ప్రవర్తనతోనే తాను బదిలీ కావడం పట్టణంలో చర్చనీయాంశముగా మారింది.

## బిపూరి జగన్నాథ్ (శ్రీకృష్ణుడు) రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్



ప్రజా గొంతుక జూలై 10 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ

జిల్లానల్గొండ

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి పుణ్య క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన పూరి జగన్నాథ్ (శ్రీకృష్ణుడు) రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సాక్షాత్తు పూరి జగన్నాథ్ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ . అనంతరం ఎమ్మెల్యే దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్వామి వారి కమిటీ సభ్యులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతా



సూర్యాపేటకు మొదటిసారి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులుతెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముప్పై ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు తాను చేసిన ప్రజాసేవకు గుర్తింపు గా సిఎం రేవంత్ రెడ్డి తనను రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఎటువంటి పదవులు లేనప్పటికీ సూర్యాపేట నియోజకవర్గం లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ తాను నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేశానని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పటేల్ రమేష్ రెడ్డి కి ఘనస్వాగతం పలికారు. సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు. అనంతరం పట్టణంలోని మెడికల్ కాలేజ్, కోర్టు చౌరస్తా, శంకర్ విలాస్ సెంటర్, ఎంజి రోడ్ మీదుగా బైక్ ర్యాలీతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక శాఖ మంత్రి జూపూడి కృష్ణారావు సహకారంతో టూరిజం కార్పొరేషన్ ద్వారా సూర్యాపేట సద్దల చెరువు అభివృద్ధి కి, మూసి నది అభివృద్ధి కోసం నిధులు తీసుకుని వస్తానని చెప్పారు. ఉండ్రుగొండ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కు మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సూర్యాపేట అభివృద్ధి కోసం నిధులు తీసుకుని వస్తానని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేస్తానని చెప్పారు. ఎన్నికలకు ముందు సోనియా గాంధీ హామి ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఐదు గ్యారంటీ లను సిఎం రేవంత్ రెడ్డి అమలు చేశారని, ఆగస్టు నెల 15 వ తేది నుండి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫి ని కూడ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పటేల్ రమేష్ రెడ్డి ని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ లు షఫి ఉల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్ , రమేష్ నాయుడు, స్వామి నాయుడు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, తండు శ్రీనివాస్, నేరెళ్ల మధు గౌడ్, సాజిద్ ఖాన్, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో కార్యకర్తలకు అభినందన సభ





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపెల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేసిన ఓటర్ మహాశయులకు, ,రాత్రి భవళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందన సభ నిర్వహించారు.ఈ అభినందన సభకి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి గోమాస శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్ ,జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ,రాష్టంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి దీటుగా పార్లమెంట్ లో ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చిన ప్రజలకు , కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త ,నాయకులకు ధన్యవాదములు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ప్రాంతంలో పుంజుకోవడంలో కార్యకర్తల కృషి చాలా ఉన్నది అన్నారు.ఎక్కడ లేనివిధంగా పెద్దపల్లి అసెంబ్లీలో మాజీ ఎమ్మెల్యే , ప్రస్తుత ఎమ్మెల్యే లు కుమ్మక్కు రాజకీయం చేస్తున్నారని అన్నారు. మట్టి,ఇసుక మాఫియా లో ఇద్దరు కుమ్మక్కు అయ్యి పెద్దపల్లి అసెంబ్లీ దోచుకుంటున్నారని అన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే ఆక్రమించుకున్న దేవాలయ భూముల గూర్చి ఎందుకు మాట్లాడం లేదని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో కార్యకర్తలు సర్పంచు ,వార్డు మెంబర్లు ,ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్ లుగా పోటీ చేయాలని కోరారు . ప్రజా సమస్యల గురించి ప్రశ్నించి బాధ్యత పెంచుకోవాలని, బిజెపి పార్టీ కోసం బూత్ స్థాయిలో ,గ్రామస్థాయిలో వెళ్లి శక్తి మేరకు కష్టపడాలని తెలిపారు,పార్టీ కోసం ,సిద్ధాంతం కోసం కష్టపడి పోటీతత్వంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ చల్ల నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, గొట్టముక్కల సురేష్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశం, పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, అసెంబ్లీ ప్రబారి ఆర్మల్ల పోచం, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కావేతి రాజగోపాల్, కుకట్ల నాగరాజు, కరేంగుల శ్రీనివాస్, కొప్పుల మహేష్, పోల్సాని సంపత్ రావు, కౌన్సిలర్ రాజా, మందకృష్ణ, ఓల్లే తిరుపతి, ఇర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, పెంజర్ల రాకేష్, కుక్క వంశీ, వేల్పుల రమేష్, పడాల శ్రీదర్, రాజకుమార్ ,అడిపు రమేష్, తానే అశోక్, తోట శ్రీధర్, కొమ్మ లక్ష్మన్, పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మికప్రజావ్యతిరేకత విధానాలపై పోరాడుదాం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 10

బూడిద గణేష్ సిఐటియూ జిల్లా కార్యదర్శి దేశవ్యాప్త డిమాండ్స్ డేలో భాగంగా సిఐటియూ ఆధ్వర్యంలో మంథనిలో కార్మికులు ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఆస్తులన్నీ ధ్వంసం చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్ప చెప్పిందని బడా పారిశ్రామికవేత్తలకు రాయితీలు కల్పిస్తూ కార్మిక వర్గాన్ని పెద్దయెత్తున లూటి చేసిందని విమర్శించారు.బొగ్గు గనులను వేలానికి పెట్టి బడా పారిశ్రామికవేత్తలకు అప్పజెప్పి తెలంగాణకు సిరుల సంపదైన సింగరేణిని చంపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.బొగ్గు గనులను సింగరేనికె కేటాయించాలని నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ కార్మికుల ప్రయోజనాల కోసం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనియం అని అన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేస్తూ 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల జీవోలను సవరించి కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,సీఐటీయూ నాయకులు బావు రవి,చిప్పకూర్తి చందు,ఎడ్లపల్లి రాజయ్య,అజయ్య,అనిల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నాంపల్లి సతీష్



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 10

తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఆన్వేష్ రెడ్డి సూచన మేరకు, పెద్దపల్లి జిల్లా ముస్కుల సురేందర్ రెడ్డి సూచన మేరకు , అర్థం సదానందం ఆధ్వర్యములో నాంపెల్లి సతీష్ ని ఎక్లాస్పూర్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

ఇట్టి నియామక పత్రాన్ని శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది

## జీవో 10ని రద్దు చేయాలి సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లొ ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలి అంగన్వాడీ వ్యవస్థను రక్షించాలిలిఅంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. బుదవారం అంగన్వాడీ ఆలిండియా టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి ఐ టి యు కమిటీ పిలుపుమేరకు డిమాండ్స్ డే సందర్భంగా ఐసిడిఎస్ ఆఫీసు ముందు నిరసన తెలియజేసి సూపర్డెంట్ బాసిత్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యల తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని అన్నారు ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని మరియు పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు మరియు ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్కులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆమె అన్నారు ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు పెన్షన్ 8000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ్మా మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు గత 40 సంవత్సరాల నుండి పిల్లలకు తల్లులకు సేవలందించి అనేక అవార్డులు సంస్థకు తీసుకురావడానికి కృషి చేశారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామని గొప్ప గొప్ప మాటలు చెబుతూ అంగన్వాడీలకు తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆరోపించారు నల్గొండ జిల్లాలో జీవో 10 ద్వారా సుమారు 600 మంది అతి తక్కువ పెన్షన్తో రిటైర్ కావలసిన పరిస్థితి వచ్చిందని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే కుల ఆలోచన చేసి జీవో 10ని రద్దుచేసి టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి నెలకు ఎనిమిది వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మాజి జిల్లా ఉపాధ్యక్షులు లక్కపాక రాజు, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత, ప్రధాన కార్యదర్శి కే సముద్రమ్మ, కే సునంద, అనిత,మణిరూప, ప్రమీల, ప్రకృతాంబ, రత్న,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

## అనితరెడ్డికీ ఎంపీడీవో శైలజ రెడ్డి ఘనంగా సన్మానించారు



పదవి ఉన్నా లేకపోయినా ప్రజలలో ఎప్పుడు అందుబాటులో ఉంటా అనిత రెడ్డి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై10 (చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిషత్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి.పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజాసేవ లో ఉంటానని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ అనిత రెడ్డి అన్నారు. ఐదేళ్ల పదవీ విరమణ సందర్భంగా చైర్మన్ అనిత రెడ్డి ని మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీడీవో శైలజ రెడ్డి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అనిత రెడ్డి మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజల్లోనే ఉంటానని వారు అన్నారు. గడిచిన ఐదేండ్లలో ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వసతులు ఇచ్చామన్నారు. మండల్ లోని సర్పంచ్ల ఎంపీటీసీల సహకారంతో కలిసికట్టుగా పనిచేసి ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువు.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు ప్రారంభం అయినా విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, సరైన బాల, బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం , విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేని పరిస్థితుల వ్యవస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను వున్నాయి . ఈ సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ కు

ఈ నెల 2 నుండి 8 వరకు ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన మా సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు . తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ స్టాలిన్ ,జిల్లా సహాయ కార్యదర్శ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించవద్దు






తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించొద్దని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నేనావత్ రామ్ బాబు నాయక్,జిల్లా శంకర్ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. ముందుగా ఆయన కొల్లాపూర్ మండలం మొలిచింతలపల్లి ఆదివాసి గూడెంలో చెంచు మహిళా ఈశ్వరమ్మను పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పోలీస్, ఇతర శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో నెలలో ఒక రోజు సివిల్ రైట్స్ డే ను విధిగా నిర్వహించాలని ఆదేశించారు. ఏదైనా ఘటన వెలుగుచూసిన వెంటనే బాధితులకు ఆర్థికసాయం అందించాలని, కేసు నమోదుతో పాటు చార్జిషీట్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం,పరిహారం పంపిణీలో ఆలస్యమైతే బాధితులకు చట్టంపై విశ్వసనీయత తగ్గే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికై ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, అధికారులందరూ కిందిస్థాయి నుండి వచ్చిన వారిని, ఆ విధంగానే అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. వివిధ సంఘాల నాయకులు కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూఎస్సీ,ఎస్టీల కేసుల పురోగతి వారి భూ సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ రెవిన్యూ, అదనపు ఎస్పీ రామేశ్వరులు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి గుర్తిస్తాయి నివేదికలను కమిషన్ సభ్యులకు చేరవేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యల స్థితిగతులు పరిష్కార వివరాలను తీసుకున్న చర్యలను వెల్లడించాలని అధికారులకు సూచించారు జిల్లాలో ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంతో పాటు ప్రతి మాసం సివిల్ రైట్ ఫైలును నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందిస్తామని సూచించారు. ఎస్సీ, ఎస్టీల సంఘాల నాయకులు జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు,అదనపు ఎస్పి రామేశ్వర్,జిల్లా ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ సంఘాల కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కంప్యూటర్ విద్యకు ఆమడ దూరంలో ఏజెన్సీ విద్యార్థులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్

లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విఫలమైందని 2008 సంవత్సరంలో గత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి పేద విద్యార్థికి కంప్యూటర్ విద్యను అందించాలని ప్రతి పాఠశాలకు 11 కంప్యూటర్లు చొప్పున ఇచ్చిందని శిక్షణ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని నియమించిందని ఈ వ్యవహారం అంతా ఒక కాంట్రాక్టు సంస్థకు అప్పజెప్పారని 2008 నుంచి 2013 వరకు ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టు సంస్థ 2013 వరకు ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందించారని గత ప్రభుత్వ హయాంలో కంప్యూటర్ విద్య ఊసే లేదని అన్నారు కంప్యూటర్ విద్య నిర్వహణలో లేని కారణంగా కంప్యూటర్లన్నీ బూజు పట్టి పనిచేయడం లేదని నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడం లేదని ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీ ఓసీల్లో నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్నారని ఆ కుటుంబాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని గత ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించడంలో విఫలమైందని విద్యార్థులకు కచ్చితంగా పై చదువుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం అనేది అవసరమని కాబట్టి ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలలకి 50 కంప్యూటర్లను ఇవ్వాలని శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలని ఈ బాధ్యత మొత్తం కాంట్రాక్టు సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల నాయకులు కొండ. కౌశిక్, చెన్నం. మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన బండమీది మల్లేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి, జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామానికి చెందిన కదారి అంజయ్య యాదవ్ ఇటీవల మృతి చెందారు. గ్రామ వీఆర్ఏగా విధులు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన అంజయ్య దశదిన కర్మకు చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం, బి ఎన్ రెడ్డి లు హాజరయ్యారు. అంజయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ ఆర్థిక స్థితి బాగ లేకపోవడంతో, స్పందించిన కౌన్సిలర్ బండమీది మల్లేశం రూ.10వేల సొంతంగా ఆర్థిక సాయం చేశారు. అంజయ్య కుమారుడు శ్రీనివాస్ యాదవ్ కు బి.ఎన్.రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊదరి నర్సింహ్మ, మాందోరి సురేష్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము లక్ష్మయ్య, బండమీది ఎల్లయ్య, గ్రామస్తులు బాతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషి మాత దేవాలయం లో వారాహి నవరాత్రోత్సవములు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయం లో ఆషాఢ మాసంలో విశేషమైన నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం 3 వ రోజు దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించి మాట్లాడారు. సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ఎక్కువ గా ఉత్తర భారత దేశంలో ,ముఖ్యంగా తాంత్రికులు నిర్వహిస్తుంటారు అని తెలిపారు. ఈ వారాహి నవరాత్రి పూజల్లో పాల్గొన్న వారికి భూ సమస్యలు, సొంత ఇంటి కల తో పాటు ఎలాంటి దోషాలు ఉన్న నివృత్తం అవుతాయి అని తెలిపారు. అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టి అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమము లో దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యమా వెంకటేశ్వర్లు, బ్రహ్మాండ్ల పల్లి శివ ప్రసాద్ భక్తులు ,నూక భవాని,శివ పార్వతి, మంగ,రజనీ,విజయ లక్ష్మి, సూర్యాకల, దనలక్ష్మీ,లీలావతి, శశిరేఖ,చంద్రకళ,కృష్ణ వేణి,కనక రత్నం, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తది తరులు పాల్గొన్నారు..

# ప్రయాణికులకు ఏటువంటి ఆపద జరగకుండా...



మైసమ్మకు మొక్కులు చెల్లించుకున్న ఆటో యూనియన్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని పోత్కపల్లి మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రహదారి మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రశాంత్ పిట్టల మాట్లాడుతూ,,రహదారి పైన వెళ్లే వాహనాలకు,ప్రయాణికులకు ఏటువంటి ఆపద జరగకుండా, వారి వారి గమ్యాలకు చేరుకోవాలని, అదేవిధంగా సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలంటూ అమ్మవారికి మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు . ఈ కార్యక్రమంలో

మారుతి ఆటో యూనియన్ పోత్కపల్లి అధ్యక్షులు పిట్టల ప్రశాంత్,ఉపాధ్యక్షులు తిప్పారపు రమేష్,ప్రధాన కార్యదర్శి బోంగోని అనిల్, క్యాషియర్ ఆనం సతీష్, సంయుక్త కార్యదర్శి ఏం.డి యాకుబ్ పాషా, ప్రచార కార్యదర్శి ఎండి.ఆసిఫ్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కిన్నెర రాజశేఖర్



ప్రజా గొంతుక జులై 10 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



యువత మత్తుపదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలల లోని ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం పై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను వారికి వివరించడం జరిగింది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫోటోలను అప్లోడ్ చేయకూడదని సూచించారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్. హై స్కూల్ హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గానికి రహదారుల నిర్మాణానికి రూ.148 కోట్లు మంజూరు

వనపర్తి ప్రజా గొంతుక....



వనపర్తి–పెద్దమందడి రోడ్డుకు మహార్దశ వనపర్తి నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి రూ.148 కోట్లు కేటాయించాలని కోరుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రపోజల్స్ అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే మొదటి విడతలో పెద్దమందడి రోడ్డు నిర్మాణానికి రూ 40 కోట్లు మంజూరు చేసిన మంత్రి వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రానికి బీట్ రోడ్డు నిర్మాణానికి 40 కోట్లు మంజూరైనట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు, గ్రామాలకు సంబంధించిన రహదారులన్నింటిని బలోపేతం చేసేందుకు రూ.148 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రణాళికలు రూపొందించి వాటి నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరు చేయాలంటూ బుధవారం ఎమ్మెల్యే రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరుతూ ప్రపోజల్స్ ను అందజేశారు అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మొదటి విడతగా రాజనగరం నుంచి పెద్దమందడి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి రూ. 40 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో ఏళ్ల తరబడి రోడ్డు సమస్యతో సతమతం అవుతున్న మండల ప్రజలకు రహదారి ఇబ్బందులు తప్పనున్నాయని ఆయన పేర్కొన్నారు

# కల్లూరులో అతి పురాతనమైన ఆనకట్టను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో అతి పురాతనమైన ఆనకట్టను కోరుట్ల వాగు పైన కల్లూరు శివారులో ఆనకట్ట గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా వాగు పై నిర్మితమైనటువంటి మత్తడి ధ్వంసమై పాల చెరువులోకి వెళ్లే మీరు మొత్తం వాగు లో చేరుతుందని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పరిశీలించారు. డి.ఈ తిరుమల కుమార్ మరియు ఏ.ఈ సిరాజ్ ఈ ఆనకట్ట దెబ్బతిన్న తర్వాత రెండు సార్లు సర్వే చేసి ఈ యొక్క మత్తడి నుండి మొదలుకొని పాల చెరువు వరకు ఎనిమిది కల్వార్డులు మరియు మత్తడి క్రింద అప్రాను అలాగే ఆనకట్టకు ఇరువైపులా సైడ్ వాళ్లు నిర్మించాలని ప్రతిపాదనలను తయారు చేసినట్టు దాదాపు దీనంతటికీ మూడు కోట్ల పైచిలుకు వ్యయం అవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, నాయకులు సాయి రెడ్డి,జగన్ రావు,గంగాధర్, లక్ష్మారెడ్డి,నిజాముద్దీన్,రాజశేఖర్, పాల్గొన్నారు.

# బండ్రు శోభారాణి కి శుభాకాంక్ష లు తెలిపిన ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై బుదవారం రోజున బాధ్యతలు చేపట్టిన బండ్రు శోభారాణి కి మంత్రి సీతక్క తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బండ్రు శోభారాణి కి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహిళల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మహిళా సాధికారత కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని.. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ తొడ్పాటు అందించాలని కోరారు..

# వనమహోత్సవములో భాగంగా మొక్కలు నాటిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇతర మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని అలాంటప్పుడే మొక్కలు పెరిగి వృక్షాలు అవుతాయని ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పుప్పాల ప్రభాకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం సంఘ లింగం గుండోజి శ్రీనివాస్ ఆడెపు మధు మోర్తడ్ లక్ష్మీనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత ఏం బేరి సత్యనారాయణ చింత రూపలత అశోక్ ముజ్ బిత్ తెడ్డు విజయ్ బొల్లె నర్సయ్య మునిసిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు సెల్ ఫోన్లు రికవరీ



వనపర్తి :ప్రజా గొంతుక

వనపర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులకు సంబంధించిన సెల్ ఫోన్ లు చాకచక్యంగా సి ఈ ఐ ఆర్ కోడి ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు, బుధవారం స్వాధీనం చేసుకున్న సెల్ఫోన్లను బాధితులు మన్యపు మన్యం, బై రోజు వెంకటయ్య, గొర్ల రాధాకృష్ణ, శివ అనే వ్యక్తులకు అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ మధ్యకాలంలో సెల్ఫోన్ దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు తమ తమ సెల్ ఫోన్లు , లాప్టాప్ లు తగు జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎస్ఐ కోరారు, ఈ సందర్భంగా దోపిడికి గురైన సెల్ఫోన్లను స్వాధీనం చేసిన ఎస్సై జలంధర్ రెడ్డి కి బాధితులు అభినందనలు తెలిపారు,

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
ఎమ్మెల్యే విజయ రమణారావు.

ప్రజా గొంతుక పెద్దపల్లి :





సీజనల్ వ్యాధులు నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్థులు గ్రామాల్లో జ్వరాలు ప్రబాలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వైద్య, పీఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వైద్యలతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డుల్లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సుదర్శన్, నూగిల్ల మల్లయ్య, సందనవేన రాజేందర్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, బూతగడ్డ సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు కొమ్ము అభిలాష్, దొడ్డుపల్లి జగదీష్, కరుణాకర్, పోసాని మల్లేష్, సాగర్, శరత్ గజ్జెల కనకయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు, అశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెద్దపల్లి :





సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, అధికారులతో మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మొక్కలు నాటారు.ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే విజయరమణ రావుకు విద్యార్థులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 27 లక్షల మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వన మహోత్సవంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలన్నారు. సుల్తానాబాద్ మండలంలో 1 లక్ష 25 వేల మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి 6 పండ్ల, పూల మొక్కలు ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన మొక్కలను ప్రతి ఒక్కరు విధిగా నాటి మొక్కను సంరక్షించేందుకు కృషి చేయాలి అన్నారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని దీనివల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషమ్మ తల్లి బోనాల పండుగ



ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం లో ప్రారంభమైన బోనాల పండుగలు.మొదట గోల్కొండ జగదాంబిక ఆలయంలో ప్రారంబమై తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల పండుగాను నిర్వహిస్తారు. ఆతరువాత చివరగా లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో,ఇతర చోట్ల నిర్వహిస్తారు.మండల పరిధిలోని మరికల్ గ్రామంలో బుధవారం రోజున పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలని అలంకరణ చేసి ఊరేగింపు గా పోషమ్మ తల్లి గుడి కి వెళ్ళి భక్తి తో పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, నరేందర్ ప్రసాద్, రవి,నర్సింలు,రాజు,మల్లేష్,మహిళలు,యువకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ చైర్మన్ గా జంగా బాధ్యతల స్వీకరణ



హాజరైన మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవూరి, సిరిసిల్ల
భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు
ప్రజా గొంతుక/ హైదరాబాద్

రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గా జంగా రాఘవరెడ్డి బుధవారం హైదరాబాద్ బషీర్ బాగ్ పరిశ్రమల భవన్లో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ భవన్ కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా జిల్లాలోని రైతులందరికీ న్యాయం చేశానని, అదేవిధంగా బ్యాంకు అభివృద్ధికి కూడా కృషి చేశానన్నారు. కార్పొరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ అద్దె బస్సుల పైన డ్రైవర్లుగా పనిచేస్తున్న వారందరికీ ఆర్టిసి లో మొదటి ప్రాధాన్యత కల్పించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎం.డి సజ్జనార్,సంబంధిత అధికారులు ఆర్టీసీలో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఆర్టీసీలో మేము ప్రైవేట్ బస్సు డ్రైవర్లుగా దాదాపుగా 10 నుంచి 15 సంవత్సరాల నుండి ఆర్టీసీని నమ్ముకొని ప్రైవేటు ఆర్టీసీ బస్సుల పైన విధులు నిర్వహిస్తున్నామని ఎప్పటికైనా మమ్మల్ని ఆర్టీసీలో విలీనం చేస్తారని నమ్మకం కొద్ది ఇప్పటివరకు పని చేసుకుంటూ వచ్చామని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ ఇచ్చినందుకు సంతోషమే కానీ ఇప్పటివరకు ఆర్.టి.సి అద్దె బస్సుల పైన డ్రైవర్లుగా పనిచేస్తున్న వారందరికీ మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారినందర్నీ గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. మాకే ఎందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలంటే మేము చాలా రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు నడపడంతో ఆర్టీసీ బస్సుల పైన మాకు సరైన అవగాహన ఉందని అలాగే కరోనా కష్టకాలంలో కూడా మా ప్రాణాలు లెక్క చేయకుండా ఆర్టీసీ బస్సులు నడిపిస్తూ ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో మా ప్రైవేట్ డ్రైవర్లు కీలక పాత్ర వహించారని మాకు బస్సుల పైన సరైన అవగాహన ఉంది ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా మేము ఆర్టీసీని నమ్ముకునే ఉన్నామని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికీ ప్రయాణికుల రద్దీ పెరగడంతో తీవ్ర ఇబ్బందులు కలిగినప్పటికీ మేము వెనుకడుగు వేయలేదాని గతం కంటే రెట్టింపు ప్రజలు బస్సుల్లో ప్రయాణించినప్పటికీ మేము అప్రమత్తంగా బస్సులు నడిపి వారి గమ్యస్థానాలకు చేర్చడంలో మా కృషి చాలా ఉందని మా ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు మారుపేరు మా పైనున్న అధికారులు సూచించిన మేరకు దాన్ని తూచా తప్పకుండా పాటించి ఆర్టీసీ లాభాల్లోకి రావడానికి మా డ్రైవర్ల కృషి చాలా ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే ఆర్.టీ.సి మా సేవలు చాలా ఉన్నాయని మాకు వచ్చే జీతం ఒక్కటే ప్రైవేట్ ఓనర్ల ద్వారా వస్తుంది కానీ మా జీవితం మొత్తం ఆర్టీసీ తోనే ముడిపడి ఉందని దయచేసి ఇన్ని సంవత్సరాల నుండి చేస్తున్న కృషిని దృష్టి సారించి మాకు ఇప్పుడు ఇచ్చే ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎం,డి సజ్జనాత్ సంబంధిత అధికారులను కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రికి భూమి పూజ



చెసిన ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి
కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

దశాబ్దాల కలలను సాకారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి నూతన భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లో నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా, శ్రీశైలం జాతీయ రహదారి పై ఉన్న ఆమనగల్లులో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ సరైన సమయంలో సరైన వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోయారు. మళ్ళీ అలా జరగకుండా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం 17.5 కోట్ల రూపాయలతో అధునాతనంగా మూడు అంతస్తులతో కూడిన ఆసుపత్రిని త్వరితగతిన నాణ్యతతో నిర్మించి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందేలా చూస్తామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన కొనసాగిస్తున్నాడు. అలాంటి నాయకున్ని ఎదుర్కోలేక టిఆర్ఎస్ నాయకులు నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు వారి ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించక కాలయాపన చేసిన సంగతి నిరుద్యోగులు ఇంకా మర్చిపోలేదని, మీరు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో వారు లేరని అంటున్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు, డి 82 కాలువ ద్వారా సెప్టెంబర్ నెలాఖరులోగా కాలువలు అన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. అతి త్వరలో కల్వకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్శిటీ కూడా స్థాపించబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ నెంబర్, ఠాగూర్ బాలాజీసింగ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీత, డి సి హెచ్ రాజు, డాక్టర్లు నాగరాజు, పరీక్షిత్, కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు మండల అధ్యక్షుడు తెలగమల్ల జగన్, మాడుగుల మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షుడు వసుపుల మాన్నయ్య, కేఎన్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# హరిపురం విద్యార్థులకు బ్యాగుల వితరణ...

**ప్రజా గొంతుక ఓదెల :**




ఓదెల మండలం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హరిపురంలోని 53 మంది విద్యార్థిని. విద్యార్థులకు, కొలనూర్ వాస్తవ్యులు మాసం సాగర్ తన సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులు కొనుగోలు చేసి, వారి మిత్ర బృందంచే అందజేశారు.ఈ కార్యక్రమంతో పూసం సాగర్ మిత్రులు టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, గ్రామంలోని ఇతర విద్యార్థులను కూడా పాఠశాలకు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల మనుగడకు పాటు పడలని కోరారు గత 6 సంవత్సరాలుగా హరిపురం పాఠశాల చక్కగా నడుస్తున్నరు, పాఠశాలకు అభివృద్ధికి సహకారాలు అందిస్తామనిగ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, సిరిసిల్లలో ప్రభుత్వ ఉద్యోగం చెస్తూ విద్యార్థులకు ఏదైనా సహకారాలు అందించాలనె సేవాభావంతో పాఠశాల విద్యార్యలకు బ్యాగులు అందజేసిన మాసం సాగర్ కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని అందరికి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. మహేందర్ రెడ్డి,టిఆర్ఎస్వి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శశి కుమార్.సంధానకర్త మహెష్, గడ్డం గణిష్ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సూత్రాల శ్రీనివాస్, పావని, హేచులత, హైమావతి, తోట రాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల విరాళం అందించిన కొత్తపల్లి సతీష్





## జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్తూపం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాగొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్తూపం బతుకమ్మ కుంట లో ఏర్పాటుకు జనగామ జిల్లాఐక్య కార్యాచరణ కమిటీ, వారు తెలంగాణ జయశంకర్ సేవాసమితి కమిటీ చైర్మన్ కొత్తపల్లి సతీష్ ను సంప్రదించగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు.జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి పోస్టర్ ను కొత్తపల్లి సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతో మంది ప్రజలకు సేవ చేయడానికి వెనకాడని వ్యక్తి కొత్తపల్లి సతీష్ అన్నారు. సామాజిక సేవ చేయడంలో ముందు ఉండే కొత్తపల్లి సతీష్ గారిని అడగగానే లక్ష రూపాయలు విరాళం అందించడం గొప్ప విషయమని తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళపల్లి రాజు, కౌశిక్ అజయ్, నీల రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జంగా రాఘవరెడ్డిని కలిసిన గుడి వంశిధర్ రెడ్డి

## పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం

## మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డిని హైదరాబాదులో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ పరిశ్రమ భవన్లో లింగాల గణపురం మాజీ జడ్పిటిసి సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తు మనదే ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయండి,పని చేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని గుడి వంశీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివ కుమార్ గుప్తా,బస్వగాని అనిల్ గౌడ్, అనంతుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు అదిరిపోయే వార్త

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

ఇండియన్ పోస్టల్ డిపార్ట్ మెంట్ నిరుద్యోగులకు అదిరిపోయే వార్తను అందించింది. దాదాపు 35వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయనుంది. దేశవ్యాప్తంగా పలు పోస్టల్ సర్కిళ్లలో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది. గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు అర్హులైన నిరుద్యోగుల నుంచి పోస్టల్ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ నోటిఫికేషన్ ఎప్పుడో విడుదలవ్వాల్సి ఉండగా..ఎలక్షన్ కోడ్ కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే.

అయితే ఈ నోటిఫికేషన్ ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో విడుదల కానుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 35వేల ఉద్యోగాలను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే అభ్యర్థులు పదవ తరగతి పూర్తి చేయాలి. ఎంపిక విధానం కూడా పదో తరగతి మార్కుల ఆధారంగానే ఉంటుంది. పదో తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను ఈపోస్టులకు ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల వయస్సు 18ఏండ్ల నుంచి 40ఏండ్ల మధ్య ఉండాలి.




# కాంగ్రెస్ వాళ్లు పెద్ద మార్పే తెచ్చారు

## హాస్టల పరిస్థితి పై స్పందించిన కేటీఆర్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలంటూ పలికి మొత్తానికి కాంగ్రెస్ వాళ్లు వచ్చారనిఅలాగే వారు చెప్పినట్లుగా పెద్ద మార్పే తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'జేఎన్టీయూ మెస్ చట్నీలో చిట్టెలుక అనే వార్తా క్లిప్పింగ్ను ఆయన జోడిస్తూ... కాంగ్రెస్పై విమర్శలు గుప్పించారు.

ఆనాటి కాంగ్రెస్ పాలనలో.. ప్రభుత్వ హాస్టళ్లలో దుస్థితి.. పురుగుల అన్నం.. నీళ్ల చారు.. ఈనాటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో ఇంకా అధ్వాన్న పరిస్థితి.. బల్లిపడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు అంటూ ఎద్దేవా చేశారు. మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషిత ఆహారం తిన్న విద్యార్థి జీవితం విషాదంతమైందని.నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు చేసుకున్నారని గుర్తు చేశారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ హాస్టల్లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో ఇక్కడి విద్యార్థులు బెంబేలెత్తారన్నారు.

